జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :82 పేజీలు 8 వెల : 5 మంగళవారం 09 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489



## ఇండిగో వ్యవహారంలో సమర్థంగా రామ్మోహన్ పనితీరు

ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం చేరవేత

పరిస్థితిన సమర్థంగా నిర్వహించారన్న ప్రధాని మోడీ అభినందన



# ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

**వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన**

**కొన్ని కంపెనీలు రాష్ట్రాని వీడాయి**

**ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది**

**ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం**

**ఆర్థిక నివేదికను విడుదల చేసిన సిఎం చంద్రబాబు**


**అమరావతి:** వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం అని వివరించారు. విధ్వంసమైన ఆంధప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలు గుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ. 9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం.



# గంగవరం పోర్టు వద్ద ఉద్రిక్తత

**మత్స్యకారుల ఆందోళనతో చర్చలకు పిలుపు**

విశాఖపట్టణం: గంగవరం పోర్టు గేటు వద్ద నిర్వాసిత మత్స్యకారులు ఆందోళనకు దిగడంతో పోర్టు యాజమాన్యం దిగివచ్చింది. వారిని చర్చలకు పిలిచారు. వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద తమకు ఒక్కొక్కరికి చెల్లించాల్సిన రూ. 2 లక్షల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వాసిత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఇది ఉద్రిక్తతకు దారి తీసింది. గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. గంగవరం పోర్టులోని 499 మంది కార్మికులకు ఒక్కొక్కరికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ. 2 లక్షలు ఇచ్చేందుకు ఏడాది క్రితం యాజమాన్యం ఒప్పందం చేసుకుంది. వీటి చెల్లింపుల్లో ఆలస్యం చేస్తున్నారని, పన్నుల రూపంలో డబ్బులు అయిపోయాయని అధికారులు సాకులు చెబుతున్నారని ఆరోపిస్తూ కార్మికులు కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారంకార్మికులంతా మూకుమ్మడిగా గేటు వద్దకు వచ్చారు. దీంతో యాజమాన్యం స్పందించి కార్మిక నాయకులను చర్చలకు పిలిచింది. వివిధ అంశాలపై వారితో అధికారులు చర్చిస్తున్నారు.



## 18 నెలల్లో ఏపీలో ఏ ఒక్క రంగంలో అభివృద్ధి లేదు: బొత్స

కోనసీమ: విద్యా, వైద్యం అనేవి ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని.. దురదృష్ట శాత్తు కూటమి ప్రభుత్వంలో ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అంశంతో పాటు పలు సమస్యలపై సోమవారం ఆయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో మీడియాతో మాట్లాడారు .ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేట్పురం చేయాలన్న నిర్ణయం వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు కార్యక్రమాన్ని చేపట్టాం. ఈనెల 10వ తేదీన సేకరించిన సంతకాలను ఆయన జిల్లాల కేంద్ర కార్యాలయాలకు తరలిస్తాం.



## తెలంగాణ రైజింగ్

# అన్‌స్టాపబుల్

- రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కొత్త రాష్ట్రం అయినా అభివృద్ధిలో దూకుడు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం
- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- ఎట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం

అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.



-2లో

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే

అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా

నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది

లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం

-2లో



-2లో

## వందేమాతరం

**మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా**

వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం

అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన

దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ

ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది

బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది

కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు

జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ

వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్థానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. తన పొరబాటును సరిచేసినందుకు సౌగత్‌రాయ్‌కు ధన్యవాదాలు చెబుతూ.. నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా అభ్యంతరాలున్నాయా..? అని సరదాగా ప్రశ్నించారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

అబద్దాలే ఆయన శ్వాసగా పాలన

రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన

రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ

రెండేళ్ల పాలనపై బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



-2లో

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు



-2లో

ఉదయం

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

న్యూఢిల్లీ:దేశానికి స్వాతంత్యం÷–ర వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని

అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్దాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి చర్చిస్తోందని ఆమె ఆరోపించారు. వాస్తవానికి వందేమాతరం ప్రస్తావన వచ్చినప్పుడు, మనకు చరిత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకప్పటి ప్రధానిగా కనిపించడం లేదు. ఆయన మంచి ప్రసంగాలు చేస్తారు, కానీ వాస్తవాలను అర్థం చేసుకోరు. మోడీ ప్రజలకు వాస్తవాలను అందించే విధానం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. కానీ నేను ప్రజా ప్రతినిధిని ? కళాకారుడిని కాదు' అని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం గురించి ప్రస్తావించినప్పుడు, మనకు మొత్తం చరిత్ర గుర్తుకు వస్తుందని, అది స్వాతంత్య పోరాట చరిత్ర, స్వేచ్ఛ కోసం పోరాటం, నైతికత, బ్రిటిష్ సామ్రాజ్య పతనం గుర్తుకు వస్తుందన్నారు. వందేమాతరం భారతదేశ ప్రజలను రాజకీయ, నైతిక ఆకాంక్షతో అనుసంధా నించిందని అన్నారు. వందేమాతరం నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలిపిందని, దానిపై ఈ రోజు చర్చ వింతగా అనిపిస్తుందని చెప్పారు. ఇంతకీ ఈ రోజు ఈ చర్చ అవసరం ఏమిటి, దీని ఉద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం భవిష్యత్తు వైపు చూడాలని అనుకోకుండా, మనల్ని గతంలోకి లాగడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నిజం ఏమిటంటే నేడు ఉన్న ప్రధాన మంత్రి మోడీ ఒకప్పటి ప్రధానిగా లేరని, ప్రస్తుత ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని అన్నారు. నేడు దేశ ప్రజలు సంతోషంగా లేరని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, ప్రభుత్వం వాటికి పరిష్కారాలను కనుగొనడం లేదని అన్నారు. కొందరి కారణంగా దేశానికి హాని జరుగుతోందని అన్నారు. అందుకే ఈ రోజు వందేమాతరం గురించి చర్చిస్తున్నామని, వాస్తవానికి దేశంలోని ప్రతి అణువులో వందేమాతరం సజీవంగా ఉందని, దాని గురించి చర్చించకూడదని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై ఒత్తిడి తేకుండా దేశం దృష్టిని మళ్లించాలని ఈ ప్రభుత్వం వందేమాతరం పై చర్చ పెట్టి కోరుకుంటోందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం స్వభావాన్ని ప్రశ్నించడం దానికి సంబంధించి నిర్ణయాలు తీసుకున్న గొప్ప వ్యక్తులను అవమానించడమే ఈ చర్చ ఉద్దేశమని విమర్శించారు. నెహ్రూ ఇస్రోను సృష్టించకపోతే, మీరు ఈరోజు చంద్రుడిని చేరుకునేవారు కాదు. ఆయన గెయిల్, బిహెచ్ఇఎల్, సెయిల్‌లను సృష్టించకపోతే భారతదేశం ఎలా ఉండేది? పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ దేశం కోసమే జీవించారని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

# మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం

న్యూఢిల్లీ: దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్యమ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నారు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమాతర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని ప్రధాని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరం పై విచారణకు ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో– వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందేమాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరిస్థితి దేశాన్ని

కబలించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య్ర ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్దాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ

సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్



రూపొందించాలనుకున్నామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్–2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం? ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్–డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే

ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

**క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే**

హైదరాబాద్: ఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు

చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# వందేమాతరంపై బిజెపి వారు మాట్లాడడమా?

**చర్చలో సమాజ్‌వాది ఎంపి అఖిలేశ్ యాదవ్**

న్యూఢిల్లీ: నాడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనని వాళ్లు ఇప్పుడు వందేమాతరం గురించి, ఆ గీతం విలువల గురించి మాట్లాడుతున్నారని సమాజ్‌వాది పార్టీ ఎంపి అఖిలేష్ యాదవ్ విమర్శించారు. లోక్‌సభలో వందేమాతరంపై చర్చలో పాల్గొన్న అఖిలేష్.. అధికార బీజేపీ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. వందేమాతరం జాతీయ గేయమని, ఆ గేయాన్ని ఒకరి

నమ్మకాలను ఇతరులపై రుద్దే సాధనంగా వినియోగించడం కరెక్టు కాదని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో చర్చ చేపట్టారు. వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతిఒక్కరూ అనుసరించాలని, స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా ఈ గీతం ప్రజలను ఒక్కటి చేసిందని అన్నారు. అయితే ఇవాళ కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వందేమాతరం గీతాన్ని వాడుకుంటున్నాయని బీజేపీపై విమర్శలు చేశారు. వాళ్లు నాడు బ్రిటిష్ పాలకులు పాటించిన 'విభజించు.. పాలించు' పాలసీనే అనుసరిస్తున్నారని ఆరోపించారు.

# దుర్గామాతపై చరణాలు తొలగించిన నెహ్రూ

**వందేమాతరం చర్చ సందర్భంగా కంగనా రనౌత్ వ్యాఖ్య**

న్యూఢిల్లీ: స్వాతంత్య్ర సంగ్రామాన్ని నడిపించిన వందేమాతరం గేయానికి ఎట్టకేలకు గుర్తింపు వచ్చిందని, ఆ గేయం జాతికి గర్వకారణం అని, కానీ ఆ గేయంలో ఉన్న దుర్గామాత చరణాలను కాంగ్రెస్ పార్టీ తొలగించిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. లోక్‌సభలో వందేమాతరం గేయం గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసినట్లు ఆరోపించారు. ఆ అంశం గురించి ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన గీతానికి ఇప్పుడు క్రెడిట్ దక్కడం గర్వకారణం అన్నారు. ఆ గేయంలోని దుర్గామాత చరణాలను తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి అని ఆమె ఆరోపించారు. వందేమాతం గీతంలో ఉన్న దుర్గాదేవి చరణాలను 1937లో తొలగించినట్లు ఇటీవల బీజేపీ నేత సీఆర్ కేశవన్ పేర్కొన్నారు. కొన్ని వర్గాల ప్రజలను సంతోష పెట్టేందుకు నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

హైదరాబాద్: రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్

ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం



చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గౌడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్‌ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

విశాఖపట్టణం: రాష్ట్రం పారిశ్రామికంగా శరవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014–2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డార్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024–2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు

తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండిస్టీ, ఫుడ్ ప్రాసెసింగ్

పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూములిచ్చే రైతులకూ ఉపయోగపడా లన్నారు.

ఉదయం



## అబాకస్ పోటీలలో రాణించిన వాణినికేతన్ విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్



డిసెంబర్ 8 , సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట జోనల్ లెవెల్ అబాకస్ పోటీలలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరిగిన పోటీలలో మంద మెగాన్ష్, నంది రిశ్విత, తీగల శాన్విక, మామిడి అరవింద్ లు విజేతలుగా నిలిచారు గాజుల మహేష్ బాబు, దూది అద్విత్ రెడ్డి, లింగంపల్లి దేవాన్ష్, అన రాశి సురేఖ, వజ్జపల్లి యాగ్నిక, గూడెల్లి ఆరుశ్, ఈదుల చిద్విలాసిని, ఎలుక సహస్ర, గడ్డమీది శ్రీ వైజ్ఞిక, సిరికొండ రిత్విక్, బిల్లవేణి దీక్షిత్, బొమ్మ కంటి రక్షిత్ రెడ్డి, కుక్కల హిమశ్రీ లు ప్రతిభ కనబరిచారు. అబాకస్ పోటీలలో రాణించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, అబాకస్ ఉపాధ్యాయులు రాజు రమేష్, రాజు, సుమంగళిలతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

## కలెక్టరేట్ పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ ఈవిఎం గోదాం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




ఈ సందర్భనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఈవిఎం గోదాం ను నియమావళి ప్రకారం ఓపెన్ చేసి సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాల వారీగా మిషన్ లను భద్రపరిచిన ద్వారాలను వాటికున్న సీల్ లను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని భద్రత చర్యలు తీసుకుంటున్నామని, గోదాం లోపల, బయట, చుట్టు పరివారం మొత్తం ప్రతిదీ సిసి కెమెరాలో నిక్షిప్తం అవుతాయని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు. విజిటర్ రిజిస్టర్ లో సంతకం చేశారు. అనంతరం గోదాం అందరి సమక్షంలో ముఖ ద్వారానికి తాళం వేసి సీల్ వేసారు. ఈ పూర్తి ప్రక్రియ వీడియో గ్రఫీ తీశారు.

## ఫ్యూచర్ సిటీకి అన్నపూర్ణ స్టూడియో తరలింపు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట ఆయన ఫ్యూచర్ సిటీకి వచ్చారు. అక్కడ ముఖ్యమంత్రితో కలిసి స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామని ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందిని..ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ నేను చదివాను, చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ ఒక ఫిలిం హబ్ ని కూడా తయారు చేయాలని చర్చలు జరుగుతున్నాయని. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామన్నారు.

అయితే కొత్తగా ఫ్యూచర్ సిటీలో అన్నపూర్ణ స్టూడియోను నిర్మిస్తారా లేకపోతే..పూర్తిగా బంజారాహిల్స్ నుంచి తరలిస్తారా అన్నది క్లారిటీ లేదు. అన్నపూర్ణ స్టూడియోను నిర్మించినప్పుడు అవి కొండలు, గుట్టలు, అతి కష్టం మీద నిర్మాణాలను పూర్తి చేశారు. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియో అత్యంత బిజీ ఏరియాల్లో ఒకటి. ఆ ల్యాండ్ వేల కోట్ల ఖరీదు చేస్తుంది. హిల్ట్ పాలసీలో భాగంగా అన్నపూర్ణ స్టూడియోను ఫ్యూచరీ సిటీకి తరలించేలా ఏమైనా ఒప్పందం చేసుకుంటున్నారా అన్నది తెలియాల్సి ఉంది.

హిల్ట్ పాలసీ ప్రకారం ప్రభుత్వం ఓ పర్పస్ కోసం కేటాయించిన భూములు అంటే..ఫ్యాక్టరీ లేదా సినీ స్టూడియో వంటి వాటికి కేటాయించిన భూములు వాటికే వినియోగించాలి. ఇతర వాటికి అనుమతి లేదు. అన్నపూర్ణ స్టూడియో స్టూడియో నిర్వహణకు మాత్రమే ఆ స్థలంలో వినియోగించాలి. మల్టీ యూజ్ గా ప్రభుత్వం మారిస్తే, శివారు ప్రాంతానికి స్టూడియో తరలించి అక్కడ రియల్ ఎస్టేట్, హెూటల్స్ వంటివి చేసుకోవచ్చు. నాగార్జునలో మంచి వ్యాపారి ఉన్నారు ఆయన ఏ నిర్ణయం అయినా తీసుకోవచ్చు.

## వనపర్తి జిల్లా చందాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను ఎం .చంద్రకళ /వైఫ్ ఆఫ్. జమదగ్ని.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి జిల్లా చందాపురం గ్రామంలో 2001 జనాభా ఉన్న ఈ గ్రామంలో అభివృద్ధి నోచుకోలేక అనేక సమస్యలతో విలియతాండం చేస్తున్న ఇప్పటివరకు సర్పంచ్ గా ఉన్న అభ్యర్థులు ఎటువంటి అభివృద్ధి నోచుకోలేకపోయారు వారు సమస్యలు పట్టించుకోకుండా గ్రామాన్ని నిర్లక్ష్యం చేశారు నేను ఎం చంద్రకళ అను నేను చందాపూర్ గ్రామ సమస్యల్లో పరిష్కరించడంలో ముందుండి చందాపూర్ లో కమ్యూనిటీ హాలు పోచమ్మ గుడికి అభివృద్ధి గ్రామపంచాయతీ కార్యాలయము జమ్మలమ్మ గుడి అంగన్వాడి బిల్డింగ్స్ పశువుల హాస్పిటల్ గ్రామంలో రోడ్లు డ్రైనేజీ తాగునీరు అటువంటి సమస్యలు తీర్చి ఆదర్శ గ్రామంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంటింటికి తిరిగి ఎం చంద్రకళ వైఫ్ ఆఫ్ జమదగ్ని ప్రజలను కలుస్తూ వారి ఓట్లను వేయాలని అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు వీరికి గ్రామ ప్రజలు అందరు ఐక్యతతో ఓట్లు వేస్తామని వీరికి హామీ ఇస్తున్నారు

## అసంపూర్తిగా ఉన్న ఉర్దూ స్కూల్ భవనాలను పూర్తి చేయాలి...

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉర్దూ స్కూల్ భవనాల పరిశీలన..

ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 8



మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన ఉర్దూ స్కూల్ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని మండల కార్యదర్శి కే. భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉర్దూ స్కూల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ సంత మార్కెట్ నందు నిర్మించనున్న ఉర్దూ స్కూల్ భవనాలను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. 2017 సంవత్సరంలో దాదాపు కొంతమేరకు నిధులు మంజూరఇనప్పటికీ నేటి వరకు పూర్తి కాకపోవడం వల్ల పనులు మధ్యలోనే నిలిపివేయడం దారుణమన్నారు. ప్రస్తుతము దేవనకొండ ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు చాలీచాలని గదులలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న ఉర్దూ స్కూల్ విద్యార్థులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉర్దూ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని దృష్ట్యా అదనపు గదులు నిర్మించాలని తద్వారా నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోజ్, రవికుమార్, రంగన్న, రాజు, శరత్, ఉపేంద్ర ,మధు, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి.

ఉదయం న్యూస్ వనపర్తి.




జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్, చౌహాన్, ఐపీఎస్., సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేయాలి. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలి. చెక్ పోస్టు పకడ్బందీగా నిర్వహించాలి, మద్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వనపర్తి జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో జోగులాంబ జోన్ -7 డిఐజి సమీక్ష.గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్.మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజు వనపర్తి జిల్లాఎస్పీ, ఏ ఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లలతో జోగులంబ జోన్ డిఐజి కార్యాలయంలో డీఐజీఎల్ఎస్, చౌహాన్ ఐపీఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజి మాట్లాడుతూ... ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా సరిహద్దుతో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజలలో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిర్భయంగా ఓటు ఎ ˊ ా s ˊ ు ౖ వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల నమ్మక పెంచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆలాగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఇలాంటి శాంతిభద్రతల సమస్యలు సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడం చేయాలన్నారు. సెల్ఫోన్ నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు.

పోలీస్టేషన్ల వారిగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రత్యక్ష పరీక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతని అన్నారు.

ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి, ఐపీఎస్ గారు, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్ వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరుసీఐ, శివకుమార్ జిల్లా పోలీసు అధికారులు సిఐలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో డిస్ట్రిక్ట్ లెవల్ పారా ఒలింపిక్స్ క్రీడలు

క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, డిసెంబర్ 8 :




పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో శంకర భారతిపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో డిస్ట్రిక్ట్ లెవల్ వన్డే స్పోర్ట్స్ పారా ఒలింపిక్స్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, సమగ్ర శిక్ష వికలాంగుల పారా ఒలింపిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి దాదాపు 300 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, సమాజంలో మానసిక వికలాంగులు ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. "వారి కన్నా శారీరక వికలాంగులు చాలా ఉన్నతులు" అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో భవిత సెంటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ ఇవి వికలాంగుల అభివృద్ధికి కీలకమని తెలిపారు. "భవిత సెంటర్ల ద్వారా వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఉమ్మడి కూటమి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు ఎంతో ముఖ్యమైనవి" అని ఆయన వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 6,000 మంది వికలాంగ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 28 మండలాల్లో భవిత సెంటర్లు ఉన్నాయని, వీటి ద్వారా వికలాంగులకు అవసరమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో పారా ఒలింపిక్స్ క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్రీడా ప్రాంగణాన్ని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరుపుకునేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు సమాజానికి వెలిగే జ్యోతులు...

తాడిపత్రి పట్టణంలో నిరుపేదలకు ఉచితంగా తోపుడుబండ్లు పంపిణీ చేసిన వీఆర్. రామిరెడ్డి, వి ఆర్ .వెంకటేశ్వర్ రెడ్డి...

తాడిపత్రి డిసెంబర్ 8(ఉదయం న్యూస్):




తాడిపత్రి పట్టణంలో సోమవారం నాడు వైసిపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 5 మంది నిరుపేద మహిళలకు 5 తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క తోపుడు బండి ఖరీదు 20,000 రూపాయలు 5 తోపుడుబండ్లకు లక్ష రూపాయలు విలువచేసే తోపుడుబండ్లను పంపిణీ చేయడం జరిగింది. మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకుని సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో విఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి అనే నేను నా కుటుంబం సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. మహిళలు సమాజంలో గౌరవంగా బతకాలన్న ఆశయంతో మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని ఏ ఇంట మహిళ కన్నీళ్ళకు గురవుతుందో ఆ ఇండ్లు కానీ, ఆ రాష్ట్రం కానీ, ఆ దేశం కానీ బాగుపడదు. ఈ సేవా కార్యక్రమాలన్నీ నేను నా కుటుంబం లబ్ధిదారుల వల్ల ఏదో ఆశించి కానీ వారి వల్ల ఏదో లబ్ధి చేకూరుతుందోనని కానీ ఆశించి ఈ సేవలు చేయడం లేదు. గతంలో కూడా వీఆర్ రామిరెడ్డి, వి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి అనే నేను నా కుటుంబం వందలాదిమంది పేదలకు తాడిపత్రి పట్టణంలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం జరిగింది. తాడిపత్రి నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి ప్రాంతాలలో త్రాగునీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. బాధిత నిరుపేదలకు ఉచిత అంబులెన్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పేద ఆటో కార్మికులకు కూడా డౌన్ పేమెంట్ కట్టి450 ఆటోలకు పైగా ఆటోలతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ కూడా ఆటో డ్రైవర్లకు పంపిణీ చేయడం జరిగింది. తాడిపత్రి పట్టణంలో రానున్న రోజులలో కూడా విడతలవారీగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పేరం ఆదినారాయణ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, జయరాం, రామకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్ల 6వ రోజు రిలే నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది



ఎమ్మిగనూరు పట్టణంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ రాష్ట్ర గౌరవ సలహాదారులు పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డా,, కామళె గణేష్ నాయకంటి యోహేజ్కేల్ ఎమ్మిగనూరు నియోజకవర్గం కార్యదర్శి, సాంసోన్ గారు దీక్షలో ఉన్నవారికి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు డా,, కామళే గణేష్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో 6 1/2 దశాబ్దాల క్రితం నిరుపేద చర్మకారులు తలో చేయి వేసుకొని లెదర్ సొసైటీ లిమిటెడ్ ను స్థాపించారు కొంతమంది బడాబాబులు కబ్జా చేసి షేర్ హెూల్డర్ అయిన బడుగు జీవులను బయటకు నెట్టివేశారు ఇదేమి గోరమని అడిగితే మీకు దిక్కున చోటు చెప్పుకోండని తోలుదొంగలు అన్నారు మీరన్న న్యాయం చేయండి అని అధికారులను అడిగితే మాకు ఏమి సంబంధం లేదు మీది మీరు చూసుకోండని సమాధానం ఇస్తున్నారు కొంతమంది చర్మకారులు ఎవరి మీద దయాదాక్షిణ్యల మీద ఆధారపడకుండా ఎమ్మిగనూరులో తరతరాలుగా స్వయం ప్రతిపత్తితో ఉక్కు సంకల్పంతో 1959 ఎమ్మిగనూరులో కొంతమంది చర్మకారులు చేతులు కలిపి లెదర్ సొసైటీ వర్కర్స్ కో-ఆపరేటివ్ క్యాండిడేట్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ ను స్థాపించారు కాలక్రమంలో సొసైటీ పేరు మీద 4.69 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పరిశ్రమలు నెలకొల్పడంతోపాటు జంతువుల చర్మంను శుద్ధి చేసే యంత్రం,చెప్పులు బ్యాగులు బెల్టులు తయారుకి కావలసిన ఇతర మౌలిక సదుపాయాల కోసం పదిమంది మాదిగ లెదర్ వర్కర్స్ తమ పేరు మీద కావి విలేజ్ ఇండస్ట్రియల్ కమిషన్ రుణాలు తీసుకుని అభివృద్ధి చేశారు 1988 నాటికి 191 మంది షేర్ హెూల్డర్లుగా దినదినాభివృద్ధి ఎరిగింది తర్వాత కొంతమంది బడా బాబులు అగ్రవర్ణాల వారు దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన షేర్ హెూల్డర్లను బయటకు నెట్టివేసి రోడ్ల పైన పడేశారు కావున వీరి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత మాదిగ సామాజిక వర్గానికి ఆర్థికంగా సామాజికంగా ఉపాధి కల్పించి ఆత్మగౌరవంతో ఇతరులకు సమానంగా ఎదగడానికి జీవించడానికి షేర్ హెూల్డర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు అశోక్ చక్రవర్తి సందీప్ మోషన్ రాజు తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనియన్

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, డిసెంబర్ 8 :**



సత్తెనపల్లి పట్టణం మాడా కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రెడ్ క్రాస్ వారు ఏర్పాటుచేసిన పేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగల రెడ్డిని సన్మానించిన ముస్లిం సోదరులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా సిద్ధవటం రోడ్డు లోని మైనారిటీ కార్యాలయం నందు గుర్రంపాటి వెంగల్ రెడ్డి ని సన్మానించిన ముస్లిం సోదరులు

# పిడుగురాళ్లలో సొసైటీ ఉద్యోగులు ధర్నా

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 8 :**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల బ్రాంచ్ పరిధిలోగల సొసైటీ సిబ్బంది యొక్క సమస్యలపై సోమవారం జానపాడు రోడ్డులోని బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. తమ యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సీఈఓ అరుణ, కరాలపాడు సీఈఓ అంకారావు, మాచవరం సీఈఓ గొల్లపల్లి గోపి, పెద్ద అగ్రహారం సీఈఓ వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ల సీఈఓ వీరారెడ్డి, మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కి మెమోరాండం అందచేశారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రేపటి 9/12/25 మంగళవారం నాటి కార్యక్రమాల వివరాలు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



స్థానిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గోపాల్పేట ఉమ్మడి మండలంలో" పర్యటించనున్నారుఉదయం 8 గంటలకు బుద్ధారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.8:30 గంటలకుపొల్కే పహాడ్ గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.ఉదయం 9 గంటలకు చాకల్ పల్లి లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.ఉదయం 9:30 గంటలకు గోపాల్పేటమండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.ఉదయం 10:00 గంటలకు ఏదుట్ల గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.ఉదయం 10:30 గంటలకు కేశంపేట గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.ఉదయం 11 గంటలకు చెన్నారం గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు ఉదయం 11:30 గంటలకు గొల్లపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.12 గంటలకు తల్పునూరు గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.12:30 గంటలకు రేవల్లి మండల కేంద్రంలో నిర్వహించే ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 1 గంటలకు గౌరీ దేవి పనిలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 1:30 నాగపూర్ గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 2 గంటలకు కొంకలపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారలు పాల్గొన్నారు.మధ్యాహ్నం 2బీ30 గంటలకు చీర్కపల్లి గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3 గంటలకు తాడిపర్తి గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:30 గంటలకు చెన్నూరు గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.4 గంటలకు మున్ననూరు గ్రామంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.4:30 గంటలకు జయన్న తిరుమలాపురంలో నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు కావున ఇట్టి కార్యక్రమానికి ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు ,పెద్దలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## అమృత ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన కలెక్టర్

**నరసరావుపేట, ఉదయం న్యూస్, డిసెంబర్ 8 :**




పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం తహసిల్దారు కార్యాలయం సమీపాన ఉన్న లయోలా ప్రేమ నిలయంలోని చిన్నారులకు అమృత ఆరోగ్యశ్రీ కార్డులను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయోలా సిస్టర్ కవిత, ప్రేమ నిలయం సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్రెడ్డిని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎస్ఎస్. సంఘ కార్యకర్తలు... ఏమనగా ఈనెల 13వ తేదీ స్థానిక తేరు బజార్ నందు జరుగు హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఖండ కార్యవాహ మాచని వినోద్ కుమార్ మరియు బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తొగట నరసింహులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ విభాగ ప్రచార రఘునాథ్ గారు, బిజెపి ఘనప వీరేష్ గారు, బిజెపి శివ, సంఘ కార్యకర్తలు కాసుల రాము, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా టి మహేష్,కార్యదర్శిగా కె కృష్ణ. కోశాధికారిగా, పాంగి రాంబాబు పి ఆర్ ఓ గా శ్రీరామ్ జల్లి లీగల్ అడ్వాజైర్ గా రాజారామ్ ఆగతంబిడి ఏకగ్రీవ ఎన్నిక**

**అల్లూరి జిల్లా పాడేరు న్యూస్**




ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవ సంఘం అల్లూరి జిల్లా కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నిక లో గౌరవ అధ్యక్షులుగా గండేరు పారిజాతం, అధ్యక్షులుగా తాంగుల మహేశ్వరారావు, కార్యదర్శి కొర్రా కృష్ణారావు, లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,
నూతనంగా కోశాధికారిగా (ట్రెజరర్) గా పాంగి రాంబాబు, ఉపాధ్యక్షులుగా పండు నాయక్, ఎన్నికైనట్లు నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.అనంతరం వారు వేరువేరుగా మాట్లాడుతూ ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు మాపై ఉన్న నమ్మకంతో ఈ నూతన కార్యవర్గం ఎన్నికలో ఆయా పదవుల్లో మాకు బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని వారు చెప్పారు.ఈ పదవితో మాకు మరింత బాధ్యతపెరిగిందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా సంఘం అభివృద్ధి సభ్యుల సమస్యలపై మరింత దృష్టి సారించి కృషి చేస్తామన్నారు. ఈ సంఘము యొక్క (బలోపేతానికి,) విస్తృతం కోసం సమిష్టిగా పనిచేస్తామన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో కూడా నూతన కార్యవర్గం ఎన్నికలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో పాత్రికేయుల నెలకొన్న సమస్యలతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న ఇళ్ల స్థలాల సమస్యలపై మా వంతు బాధ్యతగా పనిచేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ శ్రీరామ్,లీగల్ అడ్వాజైర్ రాజారామ్, సాక్షి సీనియర్ రిపోర్టర్ కోటి బాబు, హర్ష జనపరెడ్డి, దిలీప్ కుమార్, కేశవ్ పడాల్, శ్రావణ్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి**

**పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 292 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబరు, 08 :-**



ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని. అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యంతో, నాణ్యతతో, నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన కలెక్టర్, రీఓపెన్ అయిన 592 దరఖాస్తులను ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా %బియా%లో ఉన్న 1,797 దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ అర్జీల ఆడిట్ను నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని, ప్రతి దరఖాస్తు ప్రగతి దశను అధికారులు స్వయంగా పర్యవేక్షించి ఆలస్యానికి తావు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజా నమ్మకాన్ని మరింత బలపరచాలని కలెక్టర్ తెలిపారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు?పాణ్యం మండలం సుగాలిమెట్టకు చెందిన కత్రవత్ శేషిబాయి తమ పూర్వీకుల నుండి సాగు చేస్తున్న సర్వే నెం.430లోని రెండు ఎకరాల భూమిని ఆన్లైన్లో నమోదు చేసి, అడంగల్ మరియు పాస్బుక్ జారీ చేయవలెనని కోరుతూ జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు.?సంజాముల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన ఎం. సుశీలమ్మ తనకు పీఎం%-%కిసాన్, ఎన్టీఆర్ రైతు భరోసా నిధులు ఇప్పటివరకు అకౌంట్లో జమ కావడం లేదని తెలుపుతూ, సమస్యను పరిష్కరించవలసిందిగా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.
దొర్నిపాడు
మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన పి. శివశంకర్ రెడ్డి సర్వే నెం.350/1లో 0.15 సెంట్లు, సర్వే నెం.350/2లో 1.63 సెంట్లు కలిపి మొత్తం 1.78 సెంట్ల భూమి ఉన్నప్పటికీ, అందులో 1.58 సెంట్లు మాత్రమే ఆన్లైన్లో నమోదు అయ్యాయని, మిగతా భూమిని కూడా ఆన్లైన్లో ఎంటర్ చేయవలసిందిగా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
డీఐపిఆర్ఓ, నంద్యాల ద్వారా జారీ

# క్వింటం పదివేల చొప్పున కందులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**బెంగళూరు%-%మంత్రాలయం ప్రధాన రహదారి పై ధర్నా.**

**రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు.**

**రైతుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.**

**భారత కమ్యూనిస్టు పార్టీ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్**



రైతులు పండించిన కంది పంటను క్వింటం పదివేల చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తుగ్గలి మండల భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని బెంగళూరు%-%మంత్రాలయం ప్రధాన రహదారిపై రైతులతో కలిసి సిపిఐ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించి రోడ్డును దిగ్బంధం చేశారు.రోడ్డు దిగ్బంధం కావడంతో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంది పంటకు తక్షణమే పదివేల రూపాయల మద్దతు ధరను ప్రకటించి రైతుల ద్వారా ఎటువంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అధిక వర్షాలతో కంది పంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు కందుల దిగుబడి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలియజేశారు.ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల చొప్పున పెట్టుబడి పెడితే ఎకరానికి కనీసం 5 వేల రూపాయలు దిగుబడి రావడంలేదని వారు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల వలన రైతులకు అప్పులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు తెలియజేశారు.ఇంతగా రైతాంగం నష్టపోతుంటే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వారు తెలియజేశారు.తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీసం పండించిన పంటను కూడా ప్రభుత్వాలు మద్దతు ధరలకు కొనడం లేదని,దళారుల చేతిలో రైతులు తక్కువ ధరలకే ధాన్యాన్ని అమ్ముకొని మరింత నష్టపోతున్నారని వారు తెలియజేశారు. కంది పంటను పదివేల రూపాయల మద్దతు ధరతో ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వారు తుగ్గలి తహసిల్దార్ రవికు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,మండల కార్యదర్శి సుల్తాన్, మండల సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్,ఉప్పర్లపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు,రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు స్ఫూర్తి ప్రధాత

మహిళలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ గారు అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మేధావి, బహుజనుల ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కర్నూలు జిల్లా మద్దూరు నగరు నందు గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ గారు చేసిన కృషి మరువలేనిదని, హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆమె అన్నారు.

# ప్రతి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తాం.. రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ బీడీ బాలాజీ..

**రేణిగుంట: డిసెంబర్ 8, ఉదయం న్యూస్ ప్రతినిధి**



తిరుపతి జిల్లాలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకెళ్తామని మొదిలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బీడీ బాలాజీ అన్నారు. విజయవాడ గొల్లపూడి లోని బీసీ సంక్షేమ భవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ మొదిలియార్ కార్పొరేషన్ వెల్ఫేర్, డెవలప్మెంట్ చైర్మన్ త్యాగ రాజన్ సమక్షంలో బిసి సంక్షేమ జాయింట్ డైరెక్టర్ ఉమాదేవి డైరెక్టర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. అందులో భాగంగా రేణిగుంట మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీడీ బాలాజీ మాట్లాడుతూ ముందుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా రాష్ట్ర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని ఒక బాధ్యతగా భావించి మొదిలియార్ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా రెపరెపలాడటమే లక్ష్యంగా అందరం సమిష్టిగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. దేశం ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దినదిన అభివృద్ధి చెందుతావుందని, 2029లో మరో మారు బిజెపి అఖండ విజయం సాధించి సుపరిపాలన ను కొనసాగిస్తుందని అన్నారు.

Postal Licence No. ... 2018 - 2020
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బాలల సంక్షేమం విద్యా ప్రమాణాల మెరుగుదల కు కృషి చేస్తున్నాం

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ**

**కర్నూలు, డిసెంబర్ 08:**



బాలల సంక్షేమం విద్యా ప్రమాణాల మెరుగుదల కు కృషి చేస్తున్నాం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ మంగళవారం పెద్దపాడు లో దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బాల్యవివాహాల నివారణ అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చైర్‌పర్సన్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. తదనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలపై సమగ్రంగా ఆరాతీశారు. విద్యార్థులతో ప మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, భోజనం, చదువు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బాల సదనాల్లో విద్యతో పాటు బాలల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తూ,పిల్లలు బయటి ప్రపంచంలో ఎలా మెలగాల, అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. బాల సదనం లో వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని,పిల్లలు బాగా చదువుకోవాలని, ధైర్యంగా





జీవించాలని ఆమె సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పిల్లల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకుని, బాగా చూసుకోవాలని ఆమె సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, బాల సదనం లో 48 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మెరుగైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని, వీటిని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..బాల్య వివాహాలు చేయకూడదని, ఈ మేరకు తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు..సమాజంలో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా జీవించేలా ఆడపిల్లలకు చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం ఇంకా తగ్గించాలి

**పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల లోపలికి వీధి కుక్కలు రాకుండా చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, డిసెంబర్ 08:-**

జిల్లాలో పిజిఆర్ఎస్ పనితీరు విశ్లేషణ లో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన నివేదిక ప్రకారం నవంబర్ నెలలో ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం బాగా తగ్గిందని, డిసెంబర్ నెలలో ఇంకా ఎక్కువగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్, స్వామిత్వ, వీధి కుక్కల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీఓ ఆదోని, తహసిల్దార్ లు వెల్దుర్తి, ఎమ్మిగనూరు నవంబర్ నెలలో ఇంప్రాపర్ రెడ్రెస్సల్ శాతం చాలా బాగా తగ్గించారని, ఇలాగే జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తహసీల్దార్లు, అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులను ఆడిట్ చేయడంలో 20 శాతం పెండింగ్ ఉందని, వెంటనే ఆడిట్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.. వీధి కుక్కల సమస్యల పరిష్కారంలో భాగంగా సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల లోపలికి వీధి కుక్కలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ కాంపౌండ్ వాల్ లేని పక్షంలో వెంటనే నాచురల్ ఫెన్సింగ్ లాంటివి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... అదే విధంగా వసతి గృహాల నుండి వచ్చే చెత్తను అక్కడే పరిసరాల్లో పడవేయకుండా, మున్సిపాల్టీ వారికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... యాంటి రాబీస్ వాక్సినేషన్ లను అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. గ్రామ పంచాయతీలలో ఉన్న వీధి కుక్కలను సంబంధిత గ్రామాల్లో ఉన్న పశుసంవర్ధక శాఖ వైద్యులతో స్టెరిలైజేషన్ చేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈ ప్రక్రియ 15 రోజుల్లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కి సంబంధించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఏఈఆర్ఓ లను ఆదేశించారు.. కర్నూలు, పాణ్యం , ఆదోని నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని, సంబంధిత నియోజకవర్గాల బి ఎల్ ఓ లకు మరొక్కసారి ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు..

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 9 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ ను కోరారు. తిమ్మినాయుడు పాలెంలోని ఎస్.ఆర్.ఆర్. రెసిడెన్సీ వారు 20ఫీట్ రోడ్డు ఆక్రమించారు పరిష్కరించాలని, ఇంటి కొరకు టిడ్కో లో 25 వేలు చెల్లించాము ఇల్లు మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణపు ప్లాన్ పెండింగ్లో ఉంది పరిష్కరించాలని, వర్షానికి పాడైన రోడ్లు మారమ్మత్తు చేయాలని, పెండింగ్ లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, న్యూ ఇందిరానగర్ లోని స్మశాన వాటికలో మౌళిక వసతులు కల్పించాలని, డ్రైనేజీ కాలువల సమస్య పరిష్కరించాలని, గోవిందరాజ స్వామి గుడి సమీపంలో ఫాస్ట్ ఫుడ్ వలన ఇబ్బంది పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రభుత్వ సలహా దారు పిఎన్ఆర్ ఘన నివాళులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగల పంచాయతీ . మంగ నపల్లి.గ్రామానికి చెందిన దగ్గుపాటి రామలక్ష్మమ్మ. గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి . వైసీపీ నాయకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. వారి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

# ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా, ఐటీసీ వారి సహకారంతో

**కర్నూల్ జిల్లా(ఉదయం న్యూస్)**



అర్బన్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం హై స్కూల్, కర్నూలు నందు అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నాటక రూపంలో నిర్వహించడం జరిగింది ఈ ప్రోగ్రాం కి హెడ్మాస్టర్ మరియు ఏఎన్ఎం హాజరయ్యారు మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు.స్కూల్ హెడ్మాస్టర్ సలోమి విక్టర్ మరియు టీచర్స్ అదేవిధంగా ఈ కార్యక్రమానికి డిస్టిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ గ, ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది మరియు గ్లోబల్ ఐడి డెఫిషియన్సీ డిసార్డర్ పరంగా మాట్లాడినారు ఐజీడి సిబ్బంది కొండయ్య, హనుమంతు, కిరణ్ కుమార్, సుధాకర్, శాంతరాజు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర కోణం ఉందా ?



ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ది చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దేశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటు లోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్దరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై
కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

# ఇండిగో సంక్షోభంతో సంస్థ షేర్లు పతనం

## 7శాతం నష్టపోయిన సంస్థ షేర్లు

న్యూఢిల్లీదేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం కొనసాగు తోంది. వరుసగా ఏడోరోజైన సోమవారం కూడా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై సహా దేశ వ్యాప్తంగా 400కిపైగా విమానాలు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. ఇక ఈ సంక్షోభం వేళ ఇండిగో షేర్లు భారీగా పడిపోయాయి. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేర్ ధర సోమవారం భారీగా పడిపోయింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో ఏకంగా 7 శాతం పతనమైంది. ఆ తర్వాత కొద్దిగా కోలుకొంది. ఉదయం 10 గంటల సమయంలో షేర్లు రూ.5,160 వద్ద, 3.92 శాతం (రూ.210.50) నష్టంతో ట్రేడవుతున్నాయి. ఇక గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో ఈ షేర్ల విలువ 9 శాతానికి పైగా విలువ కోల్పోయిన విషయం తెలిసిందే.రోజుకు సుమారు 2,300 విమానాలు ఇండిగో ఎయిర్‌లైన్స్ నడుపుతున్నది. దీంతో దేశీయ విమానయాన మార్కెట్‌లో దాదాపు 65 శాతం ఆ సంస్థ ఆధీనంలో ఉన్నది. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు ఇండిగోపైనే ఎక్కువగా ఆధారపడ్డారు. అయితే ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో పైలట్ల కొరత ఎదురైంది. దీంతో డిసెంబర్ 2 నుంచి రోజుకు వేల సంఖ్యలో విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో ఇండిగో ఎయిర్‌లైన్స్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విమాన సర్వీసుల పునరుద్ధరణను వేగవంతం చేసింది. శనివారం 1,500, ఆదివారం 1,650 విమానాలు నడిపింది.

138 గమ్యస్థానాలలో 135కి కనెక్టివిటీని పునరుద్ధరించింది. అలాగే ప్రయాణికులకు రూ.610 కోట్ల భారీ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. ప్రభావిత ప్రయాణికులకు సుమారు 3,000 సామగ్రిని ఇండిగో తిరిగి ఇచ్చినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. కొన్ని రోజులుగా ఇండిగో సంస్థ నడిపే విమానాలు రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర గందరగోళానికి కారణమవుతోంది. గత కొన్ని రోజుల్లో ఇండిగోకు చెందిన వందల కొద్దీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. డీజీసీఏ నూతన ఎఫ్‌డీటీఎల్ నిబంధనలకు అనుగుణంగా సిద్ధం కావడంలో ఇండిగో వైఫల్యం చెందడంతో ఆ సంస్థ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆ ప్రభావం ఆ కంపెనీ షేర్లపై కూడా స్పష్టంగా కనబడుతోంది. ఇండిగో మాతృసంస్థ అయిన ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో భారీగా పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో ఇండిగో సంస్థ షేర్లు 9 శాతానికి పైగా పతనమయ్యాయి. సోమవారం ఉదయం ఏకంగా 7 శాతానికి పైగా పడిపోయాయి. ప్రస్తుతం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ సంస్థ షేర్లు 7.68 శాతం నష్టంలో ఉన్నాయి.

# పుష్ప-2 విడుదలకు ఏడాది






ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్ విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.

'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు.

ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు..

ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టెనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో




'వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు.

ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

## త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్టిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




# అఖండ-2కు ఓవర్సీస్ థియేటర్స్ డోర్స్ క్లోజ్

అఖండ 2 రిలీజ్ పై మద్రాస్ కోర్టులో వాదనలు ప్రారంభమయ్యాయి. ఒకవేళ తీర్పు 14 రీల్స్ కు అనుకూలంగా వచ్చినా కూడా అఖండ 2 రిలీజ్ కాకపోవచ్చు. విషయం ఏంటంటే అన్ని సమస్యలను పరిష్కరించుకుని, ఈ సాయంత్రం నాటికి సినిమాను విడుదలకు సిద్ధం చేసినా అది కేవలం ఇండియాలో మాత్రమే చేయగలరు. ఓవర్సీస్ లో అఖండ 2 కు కేటాయించిన థియేటర్స్ ను హాలీవుడ్ మూవీస్ కు కేటాయించారు.చాలా పరిమిత ప్రదేశాలలో కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ తప్ప బిగ్గెస్ట్ చైన్ థియేటర్స్ ను ఓవర్సీస్ డిస్టిబ్యూటర్లకు ఈ వారం దొరకవు.

ఇప్పటికే అఖండ 2కి కేటాయించిన చాలా షోలు 'జూటోపియా 2' మరియు 'వికెడ్: ఫర్ గుడ్' కేటాయించి బుకింగ్స్ కూడా స్టార్ట్ చేసాయి.




# సైక్ సిద్దార్థ నుంచి సాంగ్ విడుదల

శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్దార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్



# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.